# కథలు – గాథలు

## ద్వితీయ భాగము

శతావధాని

**చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి**

ఎమెస్కో

# విషయానుక్రమణిక


1. మహా నైవేద్యం ........................................ 07
2. కోపోద్రేక మహత్త్వము ........................................ 39
3. "మహదైశ్వర్యాభి వృద్ధిరస్తు" ........................................ 44
4. తిక్కనగారి నైపుణ్యం ........................................ 85
5. "పిల్లలమఱ్ఱి" వారి కవిత్వం ........................................ 113
6. గిడుగా? పిడుగా? ........................................ 124
7. బహిరంగలేఖ ........................................ 136
8. క్షమాపణ ........................................ 165
9. "దెబ్బకు దెయ్యం జంకుతుంది" ........................................ 172
10. పిండిప్రోలివారి దండితనం ........................................ 183
11. కులకట్టుబాట్లు ........................................ 189
12. కవిత్వంలో నా యెదుగు బొదుగులు ........................................ 201
13. నా సంసారానుభవం ........................................ 236
14. ముక్తులకుఁ గర్తవ్యమేమి? ........................................ 264
15. ధర్మసమన్వయము ........................................ 265
16. పరమార్థ ప్రసంగము ........................................ 266
17. అస్తివా? నాస్తివా? ........................................ 271
18. శాఖాద్వేషం ........................................ 274
19. శారదా బిల్లు ........................................ 295
20. నిజమైన శ్రేయస్సంటే ఏది? ........................................ 306

21. దేనికి తెలివెక్కు వుండాలి? ........................................ 324
22. స్త్రీల స్థితిగతులు ................................................ 330
23. అనునయం .......................................................... 336
24. దురన్యాయం ........................................................ 343
25. యెందుకీ చేదస్తం? ................................................ 357
26. నిజమాడితే నిష్ఠూరమా? ......................................... 362
27. ముష్టి .............................................................. 368
28. టెంకాయ పిచ్చికొండ ................................................ 380
29. కీ॥శే॥ ఆదిభట్ల నారాయణదాసుగారు .............................. 381
30. ఆది భట్ట ............................................................ 383
31. కృత్యాద్యవస్థ ...................................................... 386
32. శ్రీకృష్ణభగవానుఁడు .................................................. 393
33. "కులవృత్తికి సాటిరాదు గువ్వలచెన్నా" ................................ 432
34. భగవదంశ సంభూతుడు................................................. 449
35. వైఖానసులూ – వైష్ణవులూ ......................................... 453
36. మంత్రశక్తిగలవారు యీనాఁడూ ఉన్నారు ................................ 459
37. దేవుడెవరు?......................................................... 462
38. సహజ కవిత్వం .................................................... 469
39. కీ॥శే॥ అల్లంరాజు పేర్రాజుగారి స్మృతి.............................. 480
40. "గజం మిథ్య పలాయనం మిథ్య" ..................................... 484
41. బమ్మెర పోతనామాత్యుడు............................................ 489
42. బహుజనపల్లివారు ................................................. 594

43. యోచన సాధువా? యోజన సాధువా? .......................... 624

44. అర్జునుడు ................................................ 630

45. ఆంధ్రీకరణ విధానం ........................................ 639

46. మా మా రచనా విభాగం .................................... 661

47. కీ॥శే॥ చిలుకూరి వీరభద్రరావుగారు .............................. 684

48. కీ॥శే॥ జయంతి పంతులుగారు .................................. 692

49. వేంకటనాథుని పంచతంత్రం .................................... 697

50. చౌదరిగారి చిన్న సందేహాన్ని గూర్చి .............................. 722

51. చౌదరిగారి విజ్ఞప్తిని గూర్చి .................................... 727

52. రాణాప్రతాపసింహ చరిత్ర ...................................... 733

53. అభ్యనుజ్ఞ .................................................. 740

54. నాచన సోమనాథుడు ........................................ 750

55. "ఏని" శబ్ద సమాచారం ...................................... 773

56. గ్రాంథికమా? వ్యావహారికమా? .................................. 778

57. భాష ........................................................ 781

58. వింత శ్లేషలు ................................................ 787

59. చూళిక .................................................... 793

60. విద్య ...................................................... 801

61. కొప్పరపు కుమారకవుల అవధాన సందర్భంలో .......................... 809

62. కీ॥శే॥ గూడురు వియ్యన్నగారు .................................. 812

63. 'కృష్ణారావు మునివంటివాడు' .................................... 814

64. భారతాంధ్రీకరణ కాలపరిమితి .................................... 817

65. గురుశిష్య ప్రశిష్య నాటకం ........................................................ 823
66. రామాయణ కల్పవృక్షం-1 ........................................................ 831
67. కంఠశోష ........................................................ 837
68. రామాయణ కల్పవృక్షం-2 ........................................................ 841
69. శ్రీ బెల్లంకొండ రామారాయకవి........................................................ 846
70. దుర్యోధనుడు ........................................................ 856
71. పండితుల పాట్లు ........................................................ 862
72. త్యాగరాజు వైదీకి కాడా? ........................................................ 866
73. గ్రామ నామాలు ........................................................ 871
74. మన పేర్లు ........................................................ 875
75. నా బెజవాడ కాపురం........................................................ 881
76. పూర్వ వ్యాసాలు ........................................................ 886
77. రాజయోగాలు ........................................................ 890
78. నా తప్పులు........................................................ 895
79. నేటి బిరుదుల పరమ రహస్యం........................................................ 902
80. నారాయణ తీర్థులు........................................................ 905
81. ముసలితనపు అనుభవం ........................................................ 910

# మహా నైవేద్యం

(28-8-1936 సం॥ర కృష్ణాపత్రిక నుండి)

శ్రీ గురువులవారు "చెరలాటం' మొదటి భాగంలో చూపిన తప్పుల పట్టికలో కొన్నింటికి "వట్టి అమాయికులు" అనే వ్యాసంలో సమాధానం కనపఱచి వున్నాను. అందులో కొన్నిటికి శ్రీవారి భారతాన్నుంచే ప్రయోగాలు చూపి వున్నాను. కొన్నిటికి మాత్రమే చూపడంవల్ల ఆ వ్యాసం "అవసర నైవేద్యం" అనుకోవలసి వచ్చింది. యిప్పుడు తక్కిన వాటికి యావత్తుకూ, అనఁగా "చెరలాటం" మొదటి భాగంలో గురువుల వారు యెత్తుకొన్న వాటికి అన్నిటికీ "సున్నకు సున్నా, హళ్లికి హళ్ళీ" గా జవాబులు వ్రాయడంచేత దీనికి "మహానైవేద్యం" అనే పేరు యుక్తమని అట్లా వుంచడమయింది. నేను చూపిన సమాధానాలనుగూర్చి గురువులు 'హరీ లేదు అచ్యుతలే' దన్నట్లు తుష్ణీంభావాన్ని వహించి మళ్లా ప్రజాసేవలో తప్పులంటూ చూపడానికి ఆరంభించారు. అవిన్నీ మిక్కిలి శోచనీయావస్థలోనే వున్నాయి. మచ్చుకు కొంచెం చూపుతాను.

బొబ్బిలి పట్టాభిషేకానికి ప్రారంభం - "శా. చేసెన్ దీనిని వేంకటేశుఁడనుచున్" అనేదికాదు, "క. సిరియును సంపద" అనే కందపద్యం. అచ్చులో గ్రంథారంభ పద్యం వున్న భాగానికి పూర్వమందు కృతిసమర్పణ పద్యాలున్నాయి. వున్నప్పటికీ యేమాత్రం పరిశీలన వున్నవారేనా గురువులు అయితే ఆరంభం యెక్కడినుంచో గుఱితించవచ్చును. అట్టి పరిశీలన లేనికారణంచేత, గ్రంథారంభం యెక్కడనుంచో తెలిసికొనలేక వెక్కిరించడానికి మొదలు పెట్టారు. యీ అంశం షష్టిపూర్తి ముద్రణం చూచినవారి కందఱికీ విస్పష్టం అవుతుంది. ఆ ముద్రణంలో "క. సిరియును సంపదయును దామర తంపరగా నొసంగి" అనే పద్యంతోనే గ్రంథం ఆరంభమయి వుంటుంది. వక "విమర్శక బుధుఁడు" యీ మధ్య మా 'ప్రభావతీప్రద్యుమ్నా' న్ని యిట్టి రీతిగానే విమర్శించి పరిహాసాస్పదుఁడై 'క్షమాపణ'కు అగ్గమైనాఁడు. ఆ విషయం అన్యత్ర తెలుస్తుంది. బొబ్బిలి పట్టాభిషేకం శ్రీ మహారాజావారు చెన్నపురిలో అచ్చు వేయించినారు. అందువలన, వేఱుగా వ్రాసివున్న కృతిసమర్పణ పద్యాలను చివర వేయవలసి వున్ననూ మొదటవేసినారు. వేసినప్పటికీ గ్రంథారంభం యెక్కడనుంచో తెలియక పోవడంలేదు. షష్టిపూర్తి ముద్రణంలో ఆ పద్యాలు